తెలుగు డిజిటల్ పత్రిక

T MEDIA

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

శుక్రవారం
17
జూలై 2026
పరాభవ నామ సంవత్సరం
ఆషాఢ మాసం
శుక్ల పక్షం

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం


## విద్యుత్ శాఖలో AEE పోస్టుల రాత పరీక్ష వాయిదా..?

### ట్రాన్స్‌కో తాజా అప్‌డేట్ ఇదే

: రాష్ట్ర విద్యుత్ సంస్థలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, మెరిట్ ఆధారంగా నిర్వహిస్తామని ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (జేఎండీ) సూర్యసాయి ప్రవీణ్‌చంద్ స్పష్టం చేశారు. ఏతతః నియామకాలకు పస్తెళ్లీరీ 23 వేలకు పైగా దరఖాస్తులు అందాయని తెలిపారు.

ఓ ప్రకటనలో ఆయన మాట్లలఃకు.. నోటిఫికేషన్‌లో పెర్కొన్న షెడ్యూల్ ప్రకారమే ఆగస్టు 22 నుంచి 29 వరకు కంప్యూటర్ ఆధారిత రాతపరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు.

పరీక్షలు వాయిదా పడతాయని, సిలబస్‌లో మార్పులు చేశారని, ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు దళారులు సోషల్ మీడియా మరియు ఇతర వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి ప్రచారాలన్నీ పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.

గేట్ , యూజీసీ-నెట్ , క్యాట్ , సీడీఎస్ , జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలను నిర్వహించే సంస్థలు అనుసరించే ప్రమాణాల మేరకు పరీక్షా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రశ్నపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం వంటి ప్రతి దశలో గోప్యత పాటించడంతో పాటు ఎలాంటి అవకతవకలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పెర్కొన్నారు.

#### సిలబస్‌లో ఎలాంటి మార్పుల్లేవు

- గత నియామకాల సమయాల్లో అమలు చేసిన సిలబస్‌నే ఈసారి కూడా కొనసాగిస్తున్నాం.
- అయితే, గతంలో ఎనలిటికల్ అప్టిట్యూడ్‌కు కేటాయించిన 30 మార్కులను ప్రస్తుతం జనరల్ ఇంటెలిజెన్స్, రీజనింగ్, ఇంగ్లీష్, కాంప్రిహెన్సివ్ అప్టిట్యూడ్, కంప్యూటర్ నాలెడ్జ్ విభాగాలకు పునర్విభజించాం.
- 58 రోజుల సమయం ఇచ్చాం, దళారులను నమ్మి మోసపోవద్దు.
- రాతపరీక్షలో సాధించిన మెరిట్ మాత్రమే ఎంపికకు ప్రమాణం.

#### గడువు పెంపుపై ప్రచారం నిజం కాదు

- దరఖాస్తుల గడువు: జూలై 20 (ఎటువంటి పొడిగింపు లేదు)
- గడువు పెంపుపై సోషల్ మీడియాలో ప్రచారం వాస్తవం కాదు.
- పూర్తి సమాచారం అధికారిక వెబ్‌సైట్ ద్వారానే విడుదల.
- సందేహాల కోసం 24x7 ఆన్‌లైన్ గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థ అందుబాటులో ఉంది.

---

కెరియర్ చౌరస్తా:

## మీరెటు వెళ్తున్నారో తెలుసా?

### – పోనీ ఎక్కడికెళ్లాలో తెలుసా??



**హెర్డ్ మెంటాలిటీ :**
ఫ్రెండ్స్ తీసుకున్న కోర్సు, ఎక్కువ ప్యాకేజీ వస్తుందనే కారణాలతో కోర్సులు ఎంచుకోడం తప్పు. మీ సామర్థ్యం, ఆసక్తి, భవిష్యత్తు గ్రోత్ గురించి ఆలోచించండి.

**నిజాన్ని గుర్తించు :**
డిజిటల్ యుగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. కంటెంట్ క్రియేషన్, డేటా అనలిటిక్స్, రీసెర్చ్, మేనేజ్‌మెంట్, డిజైన్, సోషల్ వర్క్ వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు.

**డిగ్రీ ఒక్కటే సరిపోదు :**
డిగ్రీతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యం ముఖ్యం. కంపెనీలు నైపుణ్యం, పరిజ్ఞానం, పనితీరునే ముఖ్యంగా చూస్తున్నాయి.

#### సరైన కెరీర్ ఎలా గుర్తించాలి?

- ఏ పని చేస్తుంటే సమయం తెలియదో, అదే మీ కెరీర్!
- ఆ రంగంలో ఉన్న వారిని కలవండి, సలహాలు తీసుకోండి.
- చిన్న కోర్సులు, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులతో అనుభవం పొందండి.
- సిన్సియర్‌గా పని చేస్తే ఒక రోజు మీరు మీదే గర్వపడే స్థాయికి చేరుకుంటారు.

"మీ రూట్ మ్యాప్ స్పష్టంగా ఉండాలి – గమ్యం చేరడం ఖాయం!"

---

## "RRB జాబ్స్ నోటిఫికేషన్" విడుదల

భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 110 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ (CEN No.03/2026) పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తోంది. డిగ్రీ అర్హత గల అభ్యర్థులు ఆగస్టు 14 వరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు. కేవలం సింగిల్ స్టేజ్ కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష ద్వారానే ఈ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

#### ఆర్ఆర్‌బీ & జోన్ల వారీగా పోస్టుల వివరాలు :

- రాంచీ - 14
- జమ్ము & శ్రీనగర్ -10
- కోల్‌కతా - 08
- మాల్దా - 07
- భువనేశ్వర్ - 06
- ముంబయి - 06
- సికింద్రాబాద్ - 05
- గోరఖ్‌పూర్ - 05
- ప్రయాగ్‌రాజ్ - 04
- ముజఫర్‌పూర్ - 03
- అజ్మీర్ - 01
- అహ్మదాబాద్ - 11
- చెన్నై - 09
- బెంగళూరు - 08
- భోపాల్ - 06
- చండీగఢ్ - 06
- పట్నా - 06
- సిలిగురి - 05
- తిరువనంతపురం - 04
- బిలాస్‌పూర్ - 04
- గువాహటి - 01

**మొత్తం ఖాళీలు : 119**

**అర్హతలు :**
గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. లేదా తత్సమాన విద్యార్హతలు కలిగి ఉండాలి.

**వయోపరిమితి :**
జూలై 1, 2026 నాటికి 20 – 33 సంవత్సరాలు. SC/ST – 5 ఏళ్లు, OBC – 3 ఏళ్లు, దివ్యాంగులకు 10–15 ఏళ్ల వరకు సడలింపు.

**ప్రారంభ వేతనం :**
బేసిక్ పే నెలకు రూ.35,400 + ఇతర బెనిఫిట్స్

**దరఖాస్తు విధానం :**
ఆన్‌లైన్‌లో RRB అధికారిక వెబ్‌సైట్ ద్వారా అప్లై చేయాలి.

**దరఖాస్తు ఫీజు :**
- జనరల్, OBC, EWS : రూ.500 (టెస్ట్‌కు హాజరైతే రూ.400 రీఫండ్)
- SC, ST, మహిళలు, ట్రాన్స్‌జెండర్, EBC, దివ్యాంగులు, ఎక్స్‌సర్వీస్‌మెన్ : రూ.250 (పూర్తి ఫీజు రీఫండ్)

**ఎంపిక విధానం :**
1. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్
2. కంప్యూటర్ ఆప్టిట్యూడ్ టెస్ట్
3. ధ్రువపత్రాల పరిశీలన
4. మెడికల్ ఎగ్జామినేషన్

**ముఖ్యమైన తేదీలు :**
- ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం : జూలై 15, 2026
- దరఖాస్తు ఆఖరు తేదీ : ఆగస్టు 14, 2026
- ఫీజు చెల్లింపు ఆఖరు తేదీ : ఆగస్టు 16, 2026
- దరఖాస్తు సవరణ : ఆగస్టు 17 – ఆగస్టు 8, 2026
- స్క్రైబ్ వివరాల సమర్పణ : ఆగస్టు 27 – ఆగస్టు 31, 2026

అధికారిక వెబ్‌సైట్ : https://www.rrbapply.gov.in/#/auth/landing

మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.